ప్రజాశక్తి

ఆదివారం 22 అక్టోబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

తగ్గిన ధాన్యం కొనుగోలు లక్ష్యం

- 50 వేల మెట్రిక్ టన్నులకే ప్రణాళిక
- డిసెంబరు చివరి వారం నుంచి ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాల్లేకపోవడంతో భారీగా ధాన్యం దిగుబడులు తగ్గనున్నాయి. వర్షాల్లేక వరి పంట సాగు విస్తీర్ణం తగ్గడంతో పాటు వర్షాభావ పరిస్థితులు కొనసాగడంతో దిగుబడులు తగ్గుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. దీంతో ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యం పరిమాణం తగ్గుతుందని పౌరసరఫరాల సంస్థ అధికారులు భావించి అంచనాలు రూపొందించారు. గతేడాది కంటే ఈ ఏడాది లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి తగ్గుతుందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. గతేడాది ఖరీఫ్‌లో 1,36,232 ఎకరాలకు 1,39,242 (102 శాతం) ఎకరాల్లో వరి పంట సాగవడంతో 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వుంటుందన్న అంచనాతో సొంత అవసరాలకు వుంచుకోనూ, 72 క్లస్టర్ల ద్వారా 87,661 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విధించిన నిబంధనలకు తోడు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావడానికి రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో అతి కష్టమ్మీద 33 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగలిగారు.

ఈ ఏడాది ఇలా..

జిల్లాలోని 24 మండలాల్లో ఈ ఏడాది 380 రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికెలు)ను ఎ, బి, సి కేటగిరీలుగా విభజించి 72 క్లస్టర్ల కింద ఏర్పాటుచేశారు. వీటి ద్వారా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు ప్రాథమికంగా లక్ష్యం విధించుకున్నారు. ఈ ఖరీఫ్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 1,36,460 ఎకరాలకు 1,10,765 (81 శాతం) ఎకరాల్లో సాగైంది. వర్షాల్లేక సాగు ఆలస్యం కావడం, తరువాత వర్షాల్లేకపోవడంతో 2.50 లక్షల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి వుంటుందని వ్యవసాయశాఖాధికారులు చెబుతున్నారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే అంచనా కంటే దిగుబడులు తగ్గనున్నాయి. అందుకని గతేడాది కంటే ఈ ఏడాది కొనుగోలు చేయాల్సిన ధాన్యం లక్ష్యం 50 వేల మెట్రిక్ టన్నులకు తగ్గింది.

డిసెంబరు రెండో వారం నుంచి వరి కోతలు ప్రారంభమైతే నాలుగో వారం నుంచి కొనుగోలు ప్రారంభమవుతాయన్న అంచనాతో కొనుగోలు కేంద్రాలను పౌరసరఫరాల సంస్థ సిద్ధం చేస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందిని నియమించింది. వీరికి నవంబరులో శిక్షణ ఇవ్వనుంది.

ఈ ఏడాది సాధారణ రకం ధాన్యం క్వింటా ధర రూ.2,183గా ప్రభుత్వం ప్రకటించింది. గతేడాది ఈ ధర రూ.2.040గా వుంది. గ్రేడ్-ఎ రకం ధాన్యం ధర ఈ ఏడాది క్వింటాకు రూ.2,203 వుండగా, గతేడాది రూ.2,060గా వుంది. కొనుగోలు చేసిన ధాన్యం సమీపంలోనున్న 23 రైస్ మిల్స్‌కు సరఫరా చేసే ఆలోచనతో అధికారులున్నారు. గతంలో వలె ఈసారి కూడా రైతు భరోసా కేంద్రాల్లో అమ్మకానికి ముందు ధాన్యం మిగతా 2లో..

వాలాబు గిరిజనులతో సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

వాలాబు గిరిజనులకు తీవ్ర అన్యాయం

- ప్రజల కష్టాలు డిప్యూటీ సిఎంకు పట్టవా ?
- సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - దేవరాపల్లి : వాలాబు పంచాయతీలోని గిరిజనులకు అన్నింటా తీవ్ర అన్యాయం జరుగుతోందని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. మండలంలోని సిఐటియు కార్యాలయం వద్ద గిరిజనులతో ఆయన సమావేశమయ్యారు. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం వాలాబు రోడ్డు ముఖద్వారాన్ని పరిశీలించి, అనంతరం మాట్లాడారు. మాడుగుల నియోజకవర్గానికి చెందిన బూడి ముత్యాల నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పదవి దక్కడం అభినందనీయమే అయినా, ప్రజల సమస్యలు పరిష్కారం చేయలేని పదవులు ఎందుకని ప్రశ్నించారు. వాలాబు పంచాయతీపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి దూరంగా ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలోని పద్నాలుగు గిరిజన గ్రామాలకుగాను సగం గ్రామాలకు కూడా లింకు రోడ్లు లేవన్నారు. ఉప ముఖ్యమంత్రి సొంత మండలంలోని పరిస్థితే ఇలా ఉంటే రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవచ్చునన్నారు. శారదా నదిపై శాశ్వత బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, పినకోటకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సిపిఎం ఎంతో కృషి చేసిందని, కానీ ఈ ప్రభుత్వం వచ్చిన మిగతా 2లో..

విశాఖ నుంచి అరకుకు ప్రత్యేక రైళ్లు

వార్త 2లో..

విద్యుత్ భారాలపై నిరసన

వార్త 2లో..

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

వార్త 5లో..

సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

కార్మికుల హక్కు పెన్షన్

మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

వార్త 2లో..

వైద్య సేవల విస్తరణపై దృష్టి

- కార్పొరేట్‌కు ధీటుగా రూ.21.92 కోట్లతో కెజిహెచ్‌లో అభివృద్ధి పనులు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పేద ప్రజల ఆరోగ్య భద్రత, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టామని, వైద్య సేవలను విస్తరించడంపై దృష్టి సారించామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని అన్నారు. దానిలో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకంలో వెయ్యి వరకు ఉన్న సేవలను మూడు వేల వరకు పెంచామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పేద ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలందించేందుకు గాను విశాఖపట్నం కెజిహెచ్‌లో సుమారు రూ.21.92 కోట్లతో తలపెట్టిన పలు అభివృద్ధి

కెజిహెచ్‌లో రోగిని పలకరిస్తున్న మంత్రి రజని

పనులను ఆమె శనివారం ప్రారంభించారు. తొలుత కార్డియాలజీ విభాగంలో రూ.24 లక్షల సిఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన ఐసిసియు, ఎంసియు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

తగ్గిన ధాన్యం కొనుగోలు లక్ష్యం

వివరాలను రైతులు నమోదుచేసుకోవాల్సివుంది. రైతు పంట తప్పనిసరిగా ఈ - క్రాప్‌లో నమోదై ఇకెవైసి కావాల్సివుంది. రైతులు తమ సమస్యలను తెలియజేసేందుకు కంట్రోల్‌రూమ్, ఫోన్ నెంబర్లను పౌరసరఫరాల సంస్థ అధికారులు ఏర్పాటుచేయనున్నారు.

వైద్య సేవల విస్తరణపై దృష్టి

యూనిట్లను ప్రారంభించారు. అనంతరం కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులను పలకరించి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.11.25 కోట్లతో ఏర్పాటు చేసిన ఎంఆర్ఐ, రూ.3.82 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కానింగ్ యూనిట్లను, రూ.2.38 కోట్లతో సమకూర్చిన అధునాతన తొమ్మిది అంబులెన్స్‌లను ప్రారంభించారు. అక్కడ నుంచి స్కిల్ ల్యాబ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను మంత్రి పరిశీలించారు. రూ.1.50 కోట్లతో సమకూర్చిన పరికరాలను, స్కిల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. చివరగా ఆంధ్ర వైద్య కళాశాల వద్ద వందేళ్ల వేడుకను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, వైద్యులతో కలిసి అక్కడ ఫొటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో రూ.16 వేల కోట్లకుపైగా వైద్య రంగానికి కేటాయించామని తెలిపారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మించి, అందులో ఐదింటిని ఇటీవలే అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 90 శాతం మందికి సేవలందిస్తున్నామని వెల్లడించారు. విమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు దాదాపు రూ.250 కోట్లు కేటాయించామని, భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపడతామని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, డిసిసిబి ఛైర్మన్ కోలా గురువులు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు, ఎపిఎంఎస్ఐడిసి ఇఇ నాయుడు, డిఇ మన్మథరావు, డిసిహెచ్ఎస్ రమేశ్ కిశోర్, డిఎం అండ్ హెచ్ఒ జగదీశ్వరరావు, వైద్యాధికారులు, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

వాలాబు గిరిజనులకు తీవ్ర అన్యాయం

తరువాత పూర్తిగా విస్మరించిందని తెలిపారు. బ్రిడ్జికి రెండు వైపులా కనీసం అప్రోచ్ రోడ్డును కూడా పూర్తి చేయలేదన్నారు. ప్రజల నమ్మకాన్ని బూడి ముత్యాల నాయుడు వమ్ము చేశారని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో వైసిపి సర్పంచ్ ఓడిపోయినంత మాత్రాన వాలాబు గిరిజనులు పట్ల వివక్షత చూపించడం సరైంది కాదని అన్నారు. తక్షణమే అన్ని సమస్యలనూ పరిష్కరించాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న మాట్లాడుతూ మండలంలో వందలాది మంది పేదలు అసైన్డ్ భూములను సాగుచేసుకుంటున్నారని, వారందరినీ గుర్తించి పట్టాలు ఇవ్వాలని కోరారు. చింతలపూడి పంచాయతీలో నేరేళ్లపూడి, వీరబద్రిపేట, బోడిగరువు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బిటి.దొర అధ్యక్షతన సాగిన ఈ కార్యక్రమంలో సిహెచ్.లక్ష్మణ, కె.సన్యాసి, జె.సన్నిబాబు షేక్ అప్పాసాహెబ్, సిహెచ్.దేముడు, ఎం.ఎర్రునాయుడు, డి.శంకర్, బి.నాగేశ్వరరావు, జె.ఈశ్వరరావు, జె.పోతురాజు, ఇ.ఈశ్వరరావు, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

యుజిడి కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : యుజిడి కార్మికులను జివిఎంసి డ్రైవర్లుగా వాడుకోవడం విరమించాలని డిమాండ్ చేస్తూ శనివారం అప్పుఘర్ ప్లాంట్ వద్ద యుజిడి కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుజిడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు ఇ.ఆదినారాయణ మాట్లాడుతూ జివిఎంసి అధికారులు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల పనిని, ప్రజల సేవను గాలికి వదిలేశారన్నారు. సొంత ప్రయోజనాలకు యుజిడి కార్మికులను వాడుకుంటున్నారన్నారు. దీనిపై జివిఎంసి కమిషనర్ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. యుజిడి ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఎన్.సాయిని యుజిడి ప్లాంట్‌లో కాకుండా అధికారులు డ్రైవర్‌గా వాడుకోవటమేమిటని, అక్కడ పనులు ఎవరు చేస్తారని ప్రశ్నించారు. యుజిడిలో పనిచేసే కార్మికుల సంఖ్య ఇప్పటికే తక్కువగా ఉందన్నారు, కార్మికులకు ఇష్టంలేకపోయినా డ్రైవర్లుగా తీసుకువెళ్ళి పనిచేయించుకుంటున్నారన్నారు. రాకపోతే పని నుంచి ఆపుతామని, జీతాలు నిలుపుదల చేస్తామని కిందిస్థాయి అధికారులు బెదిరించి భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. కార్యక్రమంలో నరేష్, బద్రి, మహేష్, యేసు, అంజి, రమణ, రామలక్ష్మి, అప్పయ్యమ్మ, రత్నం పాల్గొన్నారు.

అరకుకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పండగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విశాఖపట్నం-అరకు-విశాఖపట్నం మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. 08525 విశాఖపట్నం-అరకు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు అక్టోబర్ 23 నుంచి 31 వరకు ప్రతి రోజు ఉదయం 8.30 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి 11.45 గంటలకు అరకు చేరుకుంటుంది. తిరుగు దిశలో 08526 అరకు-విశాఖపట్నం స్పెషల్ ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ 23 నుంచి 31 వరకు మధ్యాహ్నం 14.00 గంటలకు అరకులో బయలుదేరి సాయంత్రం 18.00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

ఈ ప్రత్యేక రైళ్లు విశాఖపట్నం, సింహాచలం, కొత్తవలస, శృంగవరపుకోట, బొర్రాగుహలు, అరకు మీదుగా ప్రయాణిస్తాయి. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ పండగ సీజన్‌లో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ కృషి చేస్తోందన్నారు.

కార్మికులు, ఉద్యోగుల హక్కు పెన్షన్

మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని, కార్మికులు, ఉద్యోగులు కలిసి పోరాడి సాధించుకున్న హక్కు అని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ అన్నారు. ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డిఒటి పెన్షనర్స్ అసోసియేషన్ (ఎఐబిడిపిఎ) 15వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు వివి.రమణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం 'పెన్షనర్ల సమస్యలు - ప్రభుత్వ వైఖరి - మన కర్తవ్యం' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ పెన్షన్ అనేది లేకుండా చేయాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. ఆ చర్యను ఉద్యోగులంతా సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెన్షన్ లేకుండా పోతుందని హెచ్చరించారు. సదస్సులో ఎఐబిడిపిఎ జిల్లా కార్యదర్శి కె.రామాంజనేయులు, అఖిలభారత ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.ఎ.అష్రాఫ్, రిటైర్డ్ సిఎజి ఎపి సర్కిల్ అధ్యక్షులు పిఎల్.రాజు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిఇసిహెచ్‌వి.సాగర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.గోపాలకృష్ణ, కోశాధికారి ఆర్.సత్యనారాయణ మాట్లాడారు.

సమావేశంలో నర్సీపట్నం, అనకాపల్లి, చోడవరం, మింది, మధురవాడ, సింహాచలం తదితర ప్రాంతాల నుంచి పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 70-81 సంవత్సరాలు పైబడిన పెన్షనర్లను సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా నలుగురు పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు మాధవధారలో ఉన్న కేర్ అండ్ లవ్ సంస్థ మానసిక వికలాంగ పిల్లలకు టవల్స్ పంపిణీ చేశారు.

విద్యుత్ భారాలపై నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణం తగ్గించాలని సిపిఎం సీనియర్ నాయకులు వై.రాజు డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలపై శనివారం జగదాంబ జంక్షన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతుంటే.. అవి చాలవన్నట్టు విద్యుత్ ఛార్జీలు పెంచడం హేయమైన చర్యని అన్నారు. మోడీ సర్కారు ఆదేశంతో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను అమలు జరపడం దారుణమన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సంతోష్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడి యువత ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సిపిఎం జగదాంబ జోన్ నాయకులు ఎం.సుబ్బారావు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని నాడు జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్, సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి చంద్రమౌళి, హోటల్ యూనియన్ నాయకులు ఎర్రిబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నర్సింగరావు, ఎం.సూరీడు, మణి, సత్యవతి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ జిల్లా తీర ప్రాంత గ్రామాలలో తరతరాల నుంచీ నివసిస్తున్న మత్స్యకారులు కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు వెయ్యి చదరపు గజాల స్థలం కేటాయించాలని వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో -ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డికి ఆయన నివాసంలో శనివారం మత్స్యకారులు వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు చాలా వెనుకబడి ఉన్నారని, వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార నాయుకులు కుక్కల నాగరాజు, కొమర అప్పలరాజు, భాస్కర్, దేశియ్య పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.557/2023 in O.S.728/2011

Between :
M. Nirmal Kumar ...Petitioner/Plaintiff
And:
P. Krishna Mohan & 6 others ...Respondents/Defendants

NOTICE To,
R-3: Pasumarthi Sudhakara Rao, S/o. Subramanya Narayana Murthy, Hindu, aged 46 years, R/at Flat No.103, Sai Krishna Residency, Shipyard Layout Colony, Visakhapatnam.
R-4: Pasumarthi Prameela, W/o. Raghava Rao, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 50 years, R/at 20-137, Ganapathinagar, Kothapalem Junction, Gopalapatnam, Visakhapatnam.
R-5: Pasumarthi Ranjani Kumari, W/o. late Krishna Mohan, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 58 years R/at D.No. 19-258-C, Chandra Nagar, Gopalapatnam, Visakhapatnam.
R-6: P.S. Pushpa Valli, S/o. Late Krishna Mohan, Hindu, aged 28 years, Rest-do-
R-7: P.N.S.Kumar, S/o. Late Krishna Mohan, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 28 years, Rest-do-

Please take notice that the above named petitioner has instituted the above case against you and others and the same stands posted to **10-11-2023** for your appearance, on that day at **10:30 A.M.,** you should be appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

S.S.CHALAM, Advocate
104 Area, Marripalem, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.558/2023 in O.S.728/2011

Between :
M. Nirmal Kumar ...Petitioner/Plaintiff
And:
P. Krishna Mohan & 6 others ...Respondents/Defendants

NOTICE To,
R-3: Pasumarthi Sudhakara Rao, S/o. Subramanya Narayana Murthy, Hindu, aged 46 years, R/at Flat No.103, Sai Krishna Residency, Shipyard Layout Colony, Visakhapatnam.
R-4: Pasumarthi Prameela, W/o. Raghava Rao, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 50 years, R/at 20-137, Ganapathinagar, Kothapalem Junction, Gopalapatnam, Visakhapatnam.
R-5: Pasumarthi Ranjani Kumari, W/o. late Krishna Mohan, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 58 years R/at D.No. 19-258-C, Chandra Nagar, Gopalapatnam, Visakhapatnam.
R-6: P.S. Pushpa Valli, S/o. Late Krishna Mohan, Hindu, aged 28 years, Rest-do-
R-7: P.N.S.Kumar, S/o. Late Krishna Mohan, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 28 years, Rest-do-

Please take notice that the above named petitioner has instituted the above case against you and others and the same stands posted to **10-11-2023** for your appearance, on that day at **10:30 A.M.,** you should be appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

S.S.CHALAM, Advocate
104 Area, Marripalem, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.559/2023 in O.S.728/2011

Between :
M. Nirmal Kumar ...Petitioner/Plaintiff
And:
P. Krishna Mohan & 6 others ...Respondents/Defendants

NOTICE To,
R-3: Pasumarthi Sudhakara Rao, S/o. Subramanya Narayana Murthy, Hindu, aged 46 years, R/at Flat No.103, Sai Krishna Residency, Shipyard Layout Colony, Visakhapatnam.
R-4: Pasumarthi Prameela, W/o. Raghava Rao, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 50 years, R/at 20-137, Ganapathinagar, Kothapalem Junction, Gopalapatnam, Visakhapatnam.
R-5: Pasumarthi Ranjani Kumari, W/o. late Krishna Mohan, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 58 years R/at D.No. 19-258-C, Chandra Nagar, Gopalapatnam, Visakhapatnam.
R-6: P.S. Pushpa Valli, S/o. Late Krishna Mohan, Hindu, aged 28 years, Rest-do-
R-7: P.N.S.Kumar, S/o. Late Krishna Mohan, D/o. Subramanya Narayana Murthy, Hindu, aged 28 years, Rest-do-

Please take notice that the above named petitioner has instituted the above case against you and others and the same stands posted to **10-11-2023** for your appearance, on that day at **10:30 A.M.,** you should be appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

S.S.CHALAM, Advocate
104 Area, Marripalem, Visakhapatnam.

In The Honourable Court of The IInd Additional Junior Civil Judge at Kakinada
C.C.No.514/2017

Between:
Yerusu Srinivasu
...Petitioner /Complainant
AND
Smt. Palla Venkata Satya Saritha Ramani, W/o. (Late) Kadagana Vijay Anand, Proprietor Flowers Advanced Cosmetic Clinic, D.No. 45-34-13, Sangam Office, Akkayyapalem, Visakhapatnam, Visakhapatnam District. Present Residing at D/o. (Late) Palla Satya Rao, D.No. 3-46, George Peta, Near Venugopala Swamy Temple, Yanam Road, Neelapalli, Tallarevu Mandal, Kakinada District.
...Respondent /Accused

ముద్దాయి హాజరు కొరకు నోటీసు

పై నెంబరు గ్రంధములో ముద్దాయిపై ఫిర్యాది దాఖలు చేసిన ఫిర్యాదు అండర్ సెక్షన్ 138/ of NI Act పై సంజాయిషీ ఇచ్చుటకు ఇదివరలో కోర్టుకు హాజరై తదుపరి గైర్హాజరు అయ్యినందున శ్రీ కోర్టు వారు నాన్ బెయిలబుల్ వారెంటు ఇచ్చినారు. సదరు వారెంటు అమలు కానందున మీరు ఉద్దేశ్యపూర్వకంగా కోర్టుకు హాజరు కానందున ఈ పబ్లికేషన్ ద్వారా కోర్టుకు హాజరవు నిమిత్తం ఈ పబ్లికేషన్ ఆర్డరు జారీ అయినందున **ది. 25-10-2023వ తేదీన పై కోర్టుకు ఉదయం గం॥ 10:00 ని॥లకు హాజరై ఫిర్యాదుపై సంజాయిషీ ఇవ్వవలసినదిగా కోర్టు వారు హుకుం జారీ చేసినారు.** అట్లు హాజరు కానిచో చట్టపరమైన అన్ని చర్యలు మీపై వ్యక్తిగతంగానూ, మీ స్థిర, చర ఆస్తులపైన చేపట్టి ఈ గ్రంధమును అమలు పరుచుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

E.GOVINDA REDDY
Advocate, Visakhapatnam.
Cell: 82472 12017

పట్టించుకునే వారేరీ?

- కూరగాయల రైతుల ఆవేదన
- కష్టమంతా దళారుల పాలు
- ప్రయివేటు మార్కెట్‌లో ఇది నిత్యకృత్యం
- అసౌకర్యాలతో ఇబ్బందులు

అరకొర సౌకర్యాలతో ఉన్న దుకాణాలు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక ప్రయివేట్ కూరగాయల మార్కెట్‌లో సౌకర్యాల మాట పక్కన పెడితే, పలు గ్రామీణ ప్రాంతాల నుంచి కూరగాయలు, ఆకు కూరలు అమ్మేందుకు వచ్చిన రైతులకు నిరంతరం నిరాశే మిగులుతోంది. భీమిలి, ఆనందపురం, పద్మనాభం, అటు విజయనగరం జిల్లా పూసపాటిరేగ తదితర మండలాల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు పండించిన దొండ, బెండ, బీర, చిక్కుడు, వంకాయలు, తోటకూర, గోంగూర, పాలకూర వంటి ఆకు కూరలు ఇక్కడి మార్కెట్‌కు తెచ్చి అమ్ముతుంటారు. ప్రతి రోజూ ఉదయం 5 గంటలకు వచ్చి కూరగాయలు అమ్మేందుకు మార్కెట్ వద్ద రైతులు పడి గాపులు కాస్తుంటారు. కేరట్, బీట్‌రూట్, ఉల్లి, బంగాళ దుంపలు మినహా మార్కెట్‌లో లభించే కూరగాయలు, ఆకుకూరలు సమీప గ్రామాల నుంచి రైతులు పండించి తెచ్చినవే.

రైతుల కష్టం దళారుల పాలు...

ఇంటిల్లి పాది ఆరుగాలం కష్టపడి పండించిన కూర గాయలను అమ్ముకొనికి తెస్తే, మార్కెట్‌లో గిట్టుబాటు ధర రావడం లేదని కొందరు రైతులు వాపోతున్నారు. దళారులు లాభపడుతున్నారని పలువురు రైతులు చెబుతున్నారు.

కనీస సౌకర్యాలు కరువు....

కొనుగోలుదారులు, రైతులు నిత్యం వచ్చే ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు మచ్చుకైనా కనిపించవు. తాగు నీటి సదుపాయం లేదు. ఉన్న మరుగు దొడ్డు ఉపయోగంలో లేవు. విద్యుత్ సౌకర్యం అంతంత మాత్రమే. కూరగాయల దుకాణాలు దాదాపు 150 వరకు ఉంటే, చికెన్, మటన్ అమ్మే దుకాణాలు 30 వరకు ఉన్నాయి. గంపల్లో చేపలు తెచ్చి అమ్మే వారు కూడా ఉన్నారు. మార్కెట్‌లోని దుకాణాల నుంచి అద్దె, ఆశీలు వసూలు సాధారణంగా జరుగుతుంది. ఇలా వస్తున్న ఆదాయానికి తగ్గట్టుగా సౌకర్యాలు అందుబాటులో లేక పోవడం విమర్శలకు తావిస్తోంది

రైతుబజారు పనులు వేగవంతం చేయాలి

రైతు బజారు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, తొందర్లోనే అందుబాటులోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

రిమాండ్ ఖైదీ మృతి

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలో రిమాండ్‌లో ఉన్న ఖైదీ కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. జైలు పర్యవేక్షణాధికారి కిశోర్‌కుమార్ కథనం ప్రకారం... గంజాయి కేసులో ముద్దాయిగా కశింకోటకు చెందిన కె.నాగరాజు (32) ఈ ఏడాది మార్చిలో జైలుకు వచ్చాడు. అప్పటి నుంచి ఇక్కడ రిమాండు ఖైదీగా ఉంటున్నాడు. కారాగారానికి వచ్చినప్పటికే ఆయన మద్యానికి బానిసై ఊపిరి తిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. మూడు నెలలుగా జైల్లో ఆసుపత్రి వైద్యులతో పాటు కెజిహెచ్‌లో సైతం వైద్యం తీసుకుంటున్నాడు. నాగరాజు ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో ఈ నెల 7న కెజిహెచ్‌లోని జైలు వార్డులో చికిత్సకోసం చేరి చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో నాగరాజు శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ విషయాన్ని నాగరాజు కుటుంబ సభ్యులకు జైలు సూపరింటెండెంట్ తెలియజేశారు.

కారు బోల్తా : డ్రైవర్ మృతి
మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక బీచ్ రోడ్డు ఐఎన్ఎస్ కళింగ ఎదురుగా శుక్ర వారం అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం... జివిఎంసి నాలుగో వార్డు నేరెళ్లవలసకు చెందిన ఊళ్ల నరసింహరాజు (36), అదే గ్రామానికి చెందిన విఆర్ఒ కోరాడ కుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వారాడ లక్ష్మణ వర్మ, మల్కాపురం ప్రాంతానికి చెందిన మరో విఆర్ఒ బి.ప్రతాప్ వెంకటకుమార్ రెండో ఆట సినిమాకు వెళ్లి భీమిలి నుంచి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు అతి వేగంగా వస్తూ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఊళ్ల నరసింహరాజు తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురు గాయాలతో విశాఖ నగరంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎస్ఐ భరత్‌కుమార్‌రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని
నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మాడుగుల:మాడుగుల శివారులో ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలో శనివారం సాయంత్రం కోడూరు, మాడుగుల ప్రధాన రహదారిలో పిరమిడ్ కేంద్రం వద్ద ఈ ప్రమాదం జరిగింది. స్కూటీ వాహనంపై ముగ్గురు, మరో బైక్‌పై ఒకరు వెళ తుండగా ఢీకొవడంతో సులేమాన్ అనే వ్యక్తికి తలకు తీవ్రగాయం కావడంతో విశాఖపట్నం తరలించారు. మిగిలిన ముగ్గురిలో కిరణ్, కోటేశ్వరరావు, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని మాడుగుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నవంబరు 31లోగా 'సార్వత్రిక' ఫీజు చెల్లించాలి

ప్రజాశక్తి - ఆరిలోవ : సార్వత్రిక విద్యాపీఠం ద్వారా 2023-24 సంవత్సరానికి పది, ఇంటర్ పరీక్షల కోసం అపరాధ రుసుం లేకుండా నవంబరు 31 లోగా ఫీజు చెల్లించాలని డిఇఒ ఎల్.చంద్రకళ తెలిపారు. పదో తరగతికి ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.100, ఇంటర్ విద్యార్థులకు ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.150, ఇంటర్ ప్రాక్టికల్ ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.100 చెల్లించాలని తెలిపారు. ఫీజులను ఎపిటి ఆన్‌లైన్ ద్వారా, గేట్‌వే పేమెంట్ ద్వారా చెల్లించవచ్చని పేర్కొన్నారు.

అవంతిలో వర్క్ షాప్

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ట్రాన్సిషన్ ఫ్రమ్ జాబ్ సీకర్స్ టు జాబ్ క్రియేటర్ అంశంపై శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. మోటా ఇంట్రో స్పెక్ అధినేత ఇ.ప్రవున్‌కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, ఉద్యోగ సంపాదనే లక్ష్యం గాకుండా, ఉద్యోగావకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వ్యాపార వేత్తలు కావాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని చెప్పారు. బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ అధినేత పట్నాయక్, ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

టిడిపి నిరసనలు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండో వార్డు పరిధి చిల్లపేటలో శనివారం కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి ఆధ్వర్యాన బాబుతో మేము కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వివరిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాడు అప్పలనాయుడు, చిల్ల ఎర్రయ్యరెడ్డి, అప్పలరెడ్డి, గోపి రెడ్డి, జగన్నాథ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : టిడిపి జిల్లా కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పైలా ముత్యాల నాయుడు, తోట రత్నం, ఆడారి కిషోర్ కుమార్, నక్క కనకరాజు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా తాగునీటి పరిసరాలు

అధ్వానంగా ఉన్న తాగునీటి పరిసరాలు

ప్రజాశక్తి-సింహాచలం: పుణ్యక్షేత్రమైన సింహాచలం ప్రాంతానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ఎంతో ప్రాముఖ్యమున్న సింహాచలం ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో భక్తులు, ప్రయాణికులు మంచినీరు తాగేందుకు ఏర్పాటుచేశారు. కానీ ఎవరూ దాన్ని ఉపయోగించే పరిస్థితి లేదు. తాగునీరు ఏర్పాటుచేసిన ప్రాంతం అధ్వానంగా ఉంది. ప్రయాణికులు, భక్తులు అక్కడ వరకు వెళ్లి తాగునీటి పరిసరాలను చూసి వెనక్కు వచ్చేస్తున్నారు. షాపుల్లో వాటర్ బాటిల్ కనుక్కొని దాహార్తిని తీర్చుకుంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి తాగునీరు ఉన్న ప్రాంతంలో శుభ్రపరచి భక్తులకు మంచినీటిని అందుబాటులోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.


అపరిశుభ్రంగా ఉన్న కుళాయిల ప్రాంతం

సైకాలజీలో కాగ్నిటివ్ డిజిటల్ థెరపీ ప్రారంభం

కాగ్నిటివ్ డిజిటల్ థెరపీ కేంద్రం ప్రారంభంలో వీసీ ప్రసాదరెడ్డి

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగంలో అధునాతన కాగ్నిటివ్ డిజిటల్ థెరపీ కేంద్రాన్ని వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. కేంద్రం ప్రత్యేకతలను, ప్రజలకు, విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన రెస్ట్ రూమ్‌ను విద్యార్థినితో ప్రారంభింపజేశారు. అనంతరం విభాగాలో ప్రయోగశాలను తనిఖీ చేశారు. అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. తరగతి గదులు, సమావేశ మందిరం, ప్రయోగశాలలు ఆధునీకరించిన విధానాన్ని గమనించి, పలు సూచనలు చేశారు.

విభాగాధిపతి ఆచార్య ఎంవిఆర్.రాజు మాట్లాడుతూ, వ్యక్తిలో మానసిక సమస్యను, డిప్రెషన్, ఒత్తిడి స్థాయిలు, ఎంగ్జయిటీ, ఎమోషన్స్ వంటివి కాగ్నిటివ్ డిజిటల్ థెరపీ సహాయంతో గుర్తించడం సాధ్యపడుతుందన్నారు. వీటితో పాటు విభాగంలో ఆల్కహాల్ ఎవర్షన్ థెరపీ (మద్యం మాన్పించే విధానం), న్యూరో ఫిజియాలజికల్ ల్యాబ్‌కు పనిచేస్తున్న విధానాలను వివరించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బటర్‌ప్లై థీమ్ పార్కు పరిశీలన

ప్రజాశక్తి -పిఎం.పాలెం : జివిఎంసి 6వ వార్డు పరిధి ఎమ్మెస్సార్ లే-అవుట్ సమీపంలో నిర్మాణం చేపడుతున్న బటర్ ప్లై థీమ్ పార్క్ స్థలాన్ని నిబంధనలకు విరుద్ధంగా భూ బదలాయింపు పేరుతో వైసిపి నేతకు కట్టబెట్టేందుకు యత్నిస్తున్న స్థలాన్ని జనసేన నాయకులు సందర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మాట్లాడుతూ, సర్వేనెంబర్ 192/ 12 పి లో వైసిపి నేతలకు చెందిన 484.39 చదరపు గజాల భూమిని జివిఎంసికి బదలాయించి ఎమ్మెస్సార్ లే-అవుట్ సర్వే నెంబరు 5/87లోని స్థలాన్ని వైసిపి నేతకు బదలాయించడానికి చేస్తున్న ప్రయత్నాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇఎన్ఎస్.చంద్రరావు, సంతోష్ నాయుడు, వార్డు మహిళా అధ్యక్షులు పోతిన అనురాధ, నాగోతి నరసింహనాయుడు, జగుపిల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేతలు ఖండన

పార్కు స్థలం కబ్జాకు గురైందని జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వైసిపి నాయకులు పిల్ల కృష్ణమూర్తి పాత్రుడు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొంత స్థలాన్ని జివిఎంసి తమకు ఇస్తే తమ స్థలంలో కొంత జివిఎంసి బదలాయింపు ఇస్తామని అనుమతి కోరామని తెలిపారు. కౌన్సిల్‌లో ఆమోదం లభించిందని చెప్పారు. దీన్ని జనసేన నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. 6, 7 వార్డుల వైసిపి అధ్యక్షులు బోట్ల అప్పలరాజు, పోతిన శ్రీనివాస్, పిల్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు కాలుష్య సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి -గాజువాక : అదాని గంగవరం పోర్టు కాలుష్య సమస్యను పరిష్కరించాలని జన విజ్ఞాన వేదిక, విశాఖపట్నం పర్యావరణ కమిటీ నాయకులు డాక్టర్ పాలూరు లక్ష్మణస్వామి, డాక్టర్ ఎం.రమేష్ కుమార్ కోరారు. గడిచిన 15 ఏళ్లలో గంగవరం పోర్టు విస్తరణలో భాగంగా బెర్తులు పెంచిందన్నారు. దీనివల్ల ఓపెన్ కోల్ యార్డ్, ఐరన్ ఓర్ యార్డ్ ఇతర రసాయాలతో వచ్చే దుమ్ము, ధూళితో కూడిన కాలుష్యంతో గాజువాక, పెదగంట్యాడ పరిధిలోని 64, 65, 66, 67 74, 75 వార్డుల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

డిపి.దేవ్, అన్నాజీరావును సన్మానిస్తున్న రామమోహనరావు

పౌర సన్మానం

ప్రజాశక్తి-మాధవధార : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల (శ్రీశయన) కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం (ఐహెచ్‌ఆర్ఎఐ) శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి డిపి.దేవ్‌ను, అఖిలభారత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సనపల అన్నాజీరావును విశాఖపట్నంలోని ఐహెచ్‌ఆర్ఎఐ కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామమోహనరావు ఆధ్వర్యాన పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారిద్దరు ఐహెచ్‌ఆర్ఎఐకు అందించిన సేవలను రామమోహనరావు కొనియాడారు. నూతన హోదాలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మరింత కృషిచేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, మహిళ, యువజన విభాగం నాయకులు, రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు పి.పెంటారావు, భారత రెవెన్యూ సర్వీసెస్ విశ్రాంత అధికారి కె.రామారావు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రకారాగారంలో కంటి పరీక్షలు చేస్తున్న శంకర్ ఫౌండేషన్ వైద్యులు

ఉచిత నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి-వేపగుంట : సమాజ సేవలో భాగంగా నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యాన శనివారం విశాఖపట్నం కేంద్ర కారాగారంలోని ఖైదీలకు ఉచితనేత్రవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కేంద్ర కారాగార సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్ ప్రారంభించారు. 270 మంది ఖైదీలకు శంకర్ ఫౌండేషన్ డాక్టర్ శక్తీసర్వరణ్, రత్నంరాజు, లంక శ్రీనివాసు తనిఖీలు నిర్వహించారు. 142 మందికి కంటి అద్దాలను ఉచితముగా అందజేశారు. శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను కిశోర్ కుమార్ కొనియాడారు. కేంద్ర కారాగారం అసిస్టెంట్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-పెందుర్తి : దసరా సెలవుల నేపథ్యంలో పిల్లలకు పెందుర్తి శాఖా గ్రంథాలయంలో పలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. కథలు రాయడం, చెప్పడం, బుక్ రివ్యూ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, టిఫిన్ బాక్సులను బహుమతులుగా గ్రంథాలయాధికారి బి.సూర్యకళ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సెయిల్‌తో సమానంగా బోనస్ చెల్లించాలి

ప్రజాశక్తి -గాజువాక : స్టీల్‌ప్లాంట్ కార్మికులకు సెయిల్ మాదిరిగా బోనస్ చెల్లించాలని నేషనల్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం బకాయి ఉన్న రూ. 9500తో పాటు ఈ ఏడాది బోనస్‌ను దసరాకు చెల్లించాలని కోరారు. యూనియన్ నాయకులు బాలయోగి పాల్గొన్నారు.

అంబేద్కర్ ఐడియాలజీ ఇన్ ద డిజిటల్ ఎరా పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ రచించిన 'అంబేద్కర్ ఐడియాలజీ ఇన్ ది డిజిటల్ ఎరా' పుస్తకాన్ని శనివారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్, ఏయూ వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి, క్రిష్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, ఏయూ పూర్వ పాలక మండలి సభ్యులు యేసుపాదం, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్, ప్రిన్సిపల్ ఆచార్య టి.శోభశ్రీ సంయుక్తంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి సాంకేతికతకు అనుసంధానంగా సామాజిక సమస్యలకు ఏ విధంగా పరిష్కారాలను చూపుతున్నాయనే అంశాలను ఈ పుస్తకంలో రచయిత ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. మొత్తం పుస్తకాన్ని 20 చాప్టర్లుగా తీర్చిదిద్దామని, అంబేద్కర్ ఆలోచనలు, నేటి సాంకేతిక యుగంలో అంబేద్కర్ ప్రాధాన్యత, అంబేద్కర్ దృక్కోణంలో డిజిటల్ ఎరాలో సామాజిక న్యాయం, సమానత్వం, ఏక్సస్ టు ఇన్ఫర్మేషన్ అండ్ నాలెడ్జ్ ఇన్ ద డిజిటల్ ఏజ్- అంబేద్కర్ విజన్, డిజిటల్ ఏక్టివిజం అండ్ సోషల్ మూమెంట్స్- లెసన్స్ ఫ్రం అంబేద్కరైట్ మూమెంట్, సామాజిక మార్పుకు సోషల్ మీడియా దోహదపడుతున్న విధానం, డిజిటల్ ప్రైవసీ, డేటా ప్రొటక్షన్ అండ్ ఇట్స్ ఇంప్లికేషన్స్ ఫర్ మార్జినలైజ్డ్ గ్రూప్స్, ఏఐ అండ్ అల్గారిథమ్స్-ఇంప్లికేషన్స్ ఫర్ సోషల్ జస్టిస్, డిజిటల్ లిటరసీ అండ్ ఎడ్యుకేషన్-ఎంపవరింగ్ ద మార్జినలైజ్డ్ తదితర అంశాలను వివరించారు. పుస్తకంలో 20 చాప్టర్లను ఒక మూక్స్ కోర్సుగా తీసుకొచ్చే ఆలోచన ఉందని రచయిత ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తెలిపారు. ప్రస్తుతం పుస్తకాన్ని అమెజాన్ కిండిల్‌లో అందరికీ అందుబాటులో ఉంచామన్నారు. ఏయూ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాన్ని డిజిటల్ మాధ్యమంలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. త్వరలో పుస్తకానికి ద్వితీయ సంచికను తీసుకురానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీన్‌లు ఆచార్య కె.బసవయ్య, జి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆలోచనలను ప్రస్తుత తరానికి చేరువ చేసే విధంగా వర్తమాన అంశాలపై పుస్తకాన్ని రచించిన ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌ని అతిథులు అభినందించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జూపూడి ప్రభాకర్, వీసీ ప్రసాదరెడ్డి తదితరులు

రిజిస్ట్రార్‌ను అభినందించిన జూపూడి

రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్ అభినందించారు. కార్యాలయంలో కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డుకు హామీ ఇచ్చారు.. మరిచారు...

రాళ్లు తేలి ఉన్న బంటా కాలనీ రహదారి

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 92 వార్డు పరిధి బంటా కాలనీలో అస్తవ్యస్తంగా మారిన రోడ్డును రాజ్యసభ సభ్యుల నిధులతో కొత్తగా వేయిస్తానని ఎమ్మెల్యే అదీప్‌రాజు ఇచ్చిన హామీకి అతీగతీ లేదు. కొద్ది నెలల క్రితం ఎమ్మెల్యే అదీప్‌రాజు, స్థానిక వైసిపి నాయకులు పర్యటించిన సమయంలో బంటా కాలనీ రోడ్డును చూసి బాగుచేస్తామని చెప్పారు. ఈ మేరకు శంకుస్థాపన కూడా చేశారు. కానీ ఇంతవరకు ఎటువంటి పనులూ జరగలేదు. ఈ రహదారిలో ప్రయాణిస్తున్న కాలనీ వాసుల తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తమ అసంతృప్తిని తెలియజేస్తామని కాలనీవాసులు చెబుతున్నారు.

విండ్‌బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక హైస్కూల్ గ్రౌండ్‌లో జిహెచ్‌ఆర్ యూత్ ఆధ్వర్యాన మూడు రోజుల పాటు నిర్వహించే విండ్‌బాల్ క్రికెట్ పోటీలను శనివారం సాయంత్రం కెఎన్‌ఆర్ అధినేత కరణంరెడ్డి నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దసరా సెలవులు సందర్భంగా నిర్వహించే ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 25 టీమ్‌లు పాల్గొంటాయని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10 వేలు, ట్రోఫీ, రెండవ బహుమతిగా రూ.6 వేలు, ట్రోఫీ అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, వైసిపి మహిళా అధ్యక్షులు పల్లా చినతల్లి, క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీప్రసాద్, పల్లా పెంటారావు, నిర్వాహకులు గణేష్, మధు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న కరణంరెడ్డి నర్సింగరావు

ఓపెన్ జిమ్ ప్రారంభం

ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఆనంద్ కుమార్

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 59వ వార్డు పరిధి ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీ అంబేద్కర్ పార్కులో కోరమండల్ ఆర్థిక సహాయం రూ.5 లక్షలతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌ను పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ శారీరక దృఢత్వం ఎంతో అవసరమన్నారు. దైనిందిన జీవితంలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ, వైఎస్‌ఆర్‌టియుసి అధ్యక్షులు పుర్రె సురేష్, వార్డు అధ్యక్షులు రేవళ్ల సత్యనారాయణ, ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బద్రీనాథ్, క్లస్టర్ అధ్యక్షులు అంగ రాంప్రసాద్, నాయకులు పొట్టి మూర్తి, పెంటారావు, మడగా రమణ, అమరావతి, బొబ్బిలి లక్ష్మి, సరోజ, ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో 79 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-విశాఖ లీగల్ : విశాఖ జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో 79 కేసులు పరిష్కార మైనట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. నష్టపరిహారంగా రూ.3,39,89,800 ఇప్పించినట్లు తెలిపింది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా రెండవ అదనపు జిల్లా జడ్జి ఎం.వెంకటరమణ వ్యవహరిస్తూ కేసులను పరిష్కరించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ఆలపాటి గిరిధర్, కార్యదర్శి ఎం.వెంకటశేషమ్మ పర్యవేక్షించారు.

'వైసిపి నుంచి విముక్తి కావాలి'

ప్రజాశక్తి-సీతమ్మధార : వైసిపి సర్కారు నుంచి ఎప్పుడు విముక్తి లభిస్తుందానని ప్రజలు ఎదురుచూస్తున్నారని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ నేత కోన తాతారావు పేర్కొన్నారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశాఖ జిల్లాలో ప్రజలు జనసేన వైపు చూస్తున్నారన్నారు. పార్టీని ప్రజల చెంతకు తీసుకెళ్లేలా ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షునిగా పంచకర్ల రమేష్‌బాబును నియమించారని తెలిపారు. టిడిపి, జనసేన కలిసి విశాఖలో మొత్తం 15 అసెంబ్లీ సీట్లు గెలుస్తాయని ధీమా వ్యక్తంచేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ, తనకున్న అనుభవంతో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు. అందరి సలహాలు, సూచనలతో ముందుకెళ్తానన్నారు. ప్రతిపక్షాలు యాత్రలు చేస్తుంటే ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబును అరెస్ట్ చేయించారని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో ఓటర్లను చైతన్యపరుస్తామని, నిజాయతీ గల పరిపాలన అందిస్తామని, ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రాజు, పీతల మూర్తియాదవ్ పాల్గొన్నారు.

శారదా పీఠాన్ని సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-పెందుర్తి : శారదా పీఠాన్ని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ శనివారం సందర్శించి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. రాజశ్యామల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిశారు. వారిని పీఠం శాలువాతో స్వరూపానందేంద్ర స్వామి సత్కరించారు. సింహాచలం ఇఒ శ్రీనివాసమూర్తి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయరాజు తదితరులు శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరయ్యారు. శనివారం రాజశ్యామల అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. సంప్రదాయాన్ని అనుసరించి పీఠం ప్రాంగణంలో బాల పూజ నిర్వహించారు.

పవన్‌తో సందీప్ చర్చలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంఛార్జి పంచకర్ల సందీప్ నియోజకవర్గంలోని పలు ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈ మేరకు సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రను జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోటేశ్వరరావు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నాయకులు కోటేశ్వరరావు

ప్రజాశక్తి -అచ్యుతాపురం

సిపిఎం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. అచ్యుతాపురంలో శనివారం జరిగిన పార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశంలో కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అచ్చుతాపురం ప్రాంతానికి గాలిలో వచ్చి వెళ్లారు తప్ప ఈ ప్రాంత సమస్యలపై పరిష్కారం దిశగా ఏ నిర్ణయం ప్రకటించలేదన్నారు. ఎస్ఇజెడ్ పరిశ్రమలలో స్థానిక నిర్వాసితులకు 75శాతం ఉద్యోగాలు ఇస్తామన్న హామీ నేటి వరకు నెరవేరలేదని తెలిపారు. ఎస్ఇజెడ్, ఫార్మా పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు 15 సంవత్సరాలు క్రితం చెల్లించిన వేతనాలే నేటికీ ఇస్తున్నారని, కనీస వేతనాల చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చినపూడి, దుప్పుతురు, చిన్నతార దెబ్బ గ్రామాల ప్రజలు పరిశ్రమల మధ్య, తీవ్రమైన కాలుష్యం బారినపడి అనారోగ్యాలకు గురవుతున్నారని, వారిని సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. అచ్యుతాపురం– అనకాపల్లి రహదారి రోడ్డు విస్తరణ చేపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పూడిమడక సముద్రతీరంలో జెట్టి నిర్మిస్తామని చెప్పి సంవత్సరాల్లో గడుస్తున్నా నీటికి పనులు మొదలుపెట్టలేదన్నారు. జగనన్న గృహకల్పకు వెదురువాడ, గొర్లె ధర్మవరం గ్రామాల్లో పేదలను నుండి సేకరించిన భూములకు పరిహారం చెల్లించకపోవడం దారుణమన్నారు. కొండకర్ల ఆవ గర్భంలో పూడిక తీయించి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అచ్యుతాపురం కేంద్రంగా ఈఎస్ఐ 100 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్యుతాపురం మండల కన్వీనర్ ఆర్.రాము, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, బుద్ద రంగారావు, తిమ్మరాజుపేట కార్యదర్శి ఎస్.రామునాయుడు, హరిపాలెం కార్యదర్శి బి.రామ్‌కుమార్, అచ్యుతాపురం కార్యదర్శి కె.సోమునాయుడు, పూడిమడక నాయకులు చేపల తాతయ్య, కృష్ణ, ఆర్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దసరా శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : దసరా సందర్భంగా అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరం శనివారం ముగిసినట్లు గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరరావు తెలిపారు. దసరా సెలవులు సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో విద్యార్థులు వచ్చి మంచి మంచి కథల పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదివి వారి సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారని కోటేశ్వరరావు చెప్పారు. తరచూ మంచి పుస్తకాలు చదవడం వలన విద్యార్థులలో మేధాశక్తి పెరుగుతుందన్నారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లయితే కాలం వృధా చేయకుండా చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా గ్రంథలయాలకు వచ్చి పుస్తకాలు చదవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

అన్నమయ్య పార్కు పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలో కొన్నేళ్లుగా శిథిలమైన అన్నమయ్య పార్కును అభివృద్ధి చేసేందుకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బీవీ సత్యవతి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం పార్కును ఆమె పరిశీలించారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే విధంగా తీర్చి దిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎంపీ సత్యవతి తెలిపారు. మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి త్వరలోనే సుందరీకరణ పనులకు ప్రారంభోత్సవం చేస్తామని చెప్పారు.

ఖరీఫ్ పంటకు వర్షాలు ప్రాణావసరం

మాట్లాడుతున్న ఆర్ఎఆర్ఎస్ సహ సంచాలకులు జగన్నాథరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రస్తుతం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఖరీఫ్ పంటలకు వర్షాలు ప్రాణావసరమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికె.జగన్నాథరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్‌లో శనివారం జరిగిన శిక్షణ సందర్శన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలతో 80 శాతం రైతులు వరి నాట్లు వేశారని, అయితే అక్టోబర్లో కేవలం 19 శాతం మాత్రమే సాధారణ వర్షపాతం నమోదు కావడం, రాబోయే వారం పది రోజుల్లో వర్షాలు కురియకుంటే తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రస్తుత వరిలో పాము పొడ తెగులు, దోమ, ఆకు ముడత తెగులు ఆశించిన నేపథ్యంలో నివారణ చర్యలు సూచించాల్సిందిగా వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలను కోరారు. శాస్త్రవేత్తలు చీడపీడల నివారణ, జీవన ఎరువులు జీవ నియంత్రణ పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కెవి రమణమూర్తి, ముకుందరావు, ఎం విశాలాక్షి, ఎం శిరీష, పి శ్రీదేవి, డి ఉమామహేశ్వరరావు, డాక్టర్ ఎంబీజీఎస్ కుమారి, వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినతిపత్రం చూపుతున్న శంకర్, పంచాయతీ కార్మికులు

పంచాయతీ కార్మికుల బకాయి జీతాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : పంచాయితీ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయితీలలో గ్రీన్ అంబాసిడర్, గ్రీన్‌గార్డ్‌లు రెండు వేలమంది పారిశుద్య కార్మికులు తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని తెలిపారు. వీరికి నెలకు రూ.6000 జీతం ఇవ్వాల్సి ఉండగా, రూ.3 వేలు మాత్రమే ఇస్తున్నారని, అది సక్రమంగా చెల్లించలేదని, 3 నెలలు జీతం బకాయిలు ఉన్నాయని తెలిపారు. దీంతో కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని, పండగ సమయంలో వీరి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మూడు నెలల పెండింగ్ జీతాలు, రూ.3 వేలు చొప్పున రావల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.చిన్నారావు, ఎం.అప్పలరాజు, లోకేష్ పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి చిన్న నాలుగు రోడ్లు జంక్షన్లో ఆర్టీసీ బస్సు షెల్టర్ నిర్మించాలని కోరుతూ సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో శనివారం ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. అనంతరం ఆర్టీసీ జిల్లా రవాణా శాఖ అధికారి పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ పట్టణంలో అతిపెద్ద రెండవ ముఖ్య కూడలి అయిన చిన నాల్గురోడ్ల జంక్షన్‌లో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు, జివిఎంసి, ఆర్టీసీ అధికారులు స్పందించి బస్ షెల్టర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా, కార్యవర్గ సభ్యులు పట్నాల కృష్ణ మోహన్, రొబ్బి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

27న బుచ్చయ్యపేటలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 27న బుచ్చయ్యపేటలో జిల్లా కలెక్టర్ జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపేట మండలం ప్రజలు తమ సమస్యలను అభ్యర్థనలను తెలియజేయాలని ఆయన కోరారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ

పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న అనకాపల్లి కలెక్టర్, ఎస్పీ తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి

విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలు మరువలేనివని కలెక్టర్ రవి పటాన్ శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం శనివారం జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పోలీసు అమరవీరుల స్మృతి స్థూపం వద్ద పరేడ్ నిర్వహించి, గౌరవ వందనం చేసి, పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ, పోలీసు కుటుంబాలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 188 మంది, మన రాష్ట్రంలో ఒకరు పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా 13 మంది అమరవీరుల ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేలు చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, న్యాయమూర్తులు జి.గంగరాజు, పి.ప్రదీప, బివి.విజయలక్ష్మి, ఎం.శివ కిరణ్, నర్సీపట్నం అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సై ఎల్.సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. వారం రోజులపాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి కెటిఎన్ శ్రీనివాసరావు, సత్యనారాయణ, తాతారావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోట : పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు సందర్భంగా కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యాన గ్రామంలో భారీ ర్యాలీ, మానవహారంగా చేపట్టి పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఉప సర్పంచ్ పందల దేవ, సీపీఐ మండల కార్యదర్శి జోగిరాజు, కొత్తకోట,రావికమతం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోలుగుంట : రోలుగుంటలో శనివారం ఎస్సై నాగకార్తీక్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి స్థానిక మెయిన్ రోడ్డు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, శాంతియుత భారతం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు మరవలేనివన్నారు.

నివాళులర్పిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి రజని, సిపి రవి శంకర్

పోలీసు అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవి శంకర్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. బీచ్ రోడ్డులోని పోలీసు అమర వీరుల స్మృతి స్థూపం వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని హాజరయ్యారు. పోలీస్ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసుల సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినం నేపథ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జునరావు, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- పరవాడ : మండలంలోని 79వ వార్డు లంకలపాలెంలో రెండు శ్మశాన వాటికల్లో 2 కోట్లతో ప్రహరీ, షెడ్ల నిర్మాణ పనులకు శనివారం పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, వైసిపి వార్డు ఇన్‌ఛార్జి అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, నాయకులు సుందరపు అప్పారావు, కర్రి నరసింగరావు, యలమర్తి వెంకటరావు, కాతా సూరేష్, ఇజ ప్రసాద్ బాబు, ఎజ వెంకటలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, సీనియర్ నాయకులు కరణం కోటేశ్వరరావు, దిగుమర్తి కాశీరావు, పిల్లా శంకరరావు, కాతా శ్రీనివాస్, గెంజి సురేష్, సుందరపు సన్యాసిరావు, కాతా నరసింగరావు, కోట్ని శ్రీను, అప్పికొండ చినరమణ, దాసరి అప్పారావు, ములుకూరి కోటేశ్వరరావు, సిమ్మ సునీల్ పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

రాంబిల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అప్పారావు, అప్పలరాజు

ప్రజాశక్తి-రాంబిల్లి

రాంబిల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రి అప్పారావు, ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలో వెలుచూరి, పెద్ద కలువులపల్లి గ్రామాల్లో నీరు లేక ఎండిపోయిన వరి పొలాలను శనివారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి పంట వేయడానికి ఎకరానికి రూ.30వేలు నుంచి రూ.35వేలు వరకు ఖర్చు చేశారని, వర్షాలు లేక పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంబిల్లి మండలంలో ఖరీఫ్ సీజన్లో 6,815 ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా కేవలం 3,130 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారని, 49 శాతం మాత్రమే వర్షపాతం నమోదైందని తెలిపారు. అయినా ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు.

నీరు లేక ఎదుగుదల లేని వరి పైరును పరిశీలిస్తున్న రైతు నాయకులు

అనకాపల్లి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఇందులో ఇద్దరు మంత్రులు ఉన్నా ఒక్కరు కూడా జిల్లాలో కరువు గురించి, రైతుల కష్టాలు గురించి మాట్లాడకపోవడం అన్యాయమన్నారు. జిల్లా కలెక్టర్ కరువు, వ్యవసాయ పరిస్థితులపై నిర్వహించిన సమావేశంలో రైతులకు సలహాలు ఇస్తున్నారు తప్ప వారిని ఆదుకోవడానికి ఏవిధమైన చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ వెంటనే అనకాపల్లి జిల్లాను, రాంబిల్లి మండలాన్ని కరువు ప్రాంతాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ జి.దేముడునాయుడు, చిన్న కాలువలపాలెం సర్పంచ్ వై.శ్రీనివాసరావు, నాయకులు సిహెచ్.శివాజీ, సిహెచ్.కృష్ణ, ఎన్.నారాయణరావు, వై.రాము, ఎం.శ్రీనివాస్, ఎస్.రాంబాబు, టి.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

నీటి వృథా అరికట్టే యంత్రం రూపకల్పన

ప్రజాశక్తి-అనకాపల్లి : డైట్ పాలిటెక్నిక్ కళాశాలలో 3వ సంవత్సరం డిప్లమో చదువుతున్న ఎన్.సందీప్, ఎన్.సాయి సూర్య, ఎన్.సాయి చంద్, ఎన్.నవ్య, పి.శ్రావణి తదితరులు నీటి వృథాను అరికట్టే యంత్రాన్ని రూపొందించారు. ఇంట్లో కానీ అపార్ట్మెంట్స్లో గాని వాటర్ ట్యాంక్ నిండినప్పుడు పరధ్యానంగా ఉండి మర్చిపోతే స్లాబ్ తడిసిపోయి వాటర్ లీకేజీ, కరెంట్ బిల్ అధికంగా వస్తుంది. ఈ పరికరంతో ట్యాంక్ నిండిన వెంటనే ఆటోమేటిక్గా మోటార్ ఆఫ్ అవుతుందని ప్రాజెక్ట్ ఇంజినీర్ బి. శేషగిరిరావు తెలిపారు. ఈ పరికరం తయారు చేయడానికి రూ.500 ఖర్చు చేసినట్లు ప్రాజెక్ట్ గైడ్ సిహెచ్ రమణ బాబు చెప్పారు. ఈ ప్రాజెక్ట్ చెయ్యడానికి ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణ ప్రియ సహకరించారని విద్యార్థులు తెలిపారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు, డీన్ డాక్టర్ కె. పార్వతి విద్యార్థులను అభినందించారు.

పదో రోజుకు ల్యాండ్ పూలింగ్ నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా మామిడి పాలెం గ్రామం వియంఆర్డిఏ జగనన్న కాలనీ లేఅవుట్లో ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులు చేపట్టిన పోరాట దీక్షలు శనివారం నాటికి 10వ రోజుకు చేరాయి. రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతులూరి వర్మ శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి, పోరాడుతున్న రైతులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూసేకరణ చట్టం-2013 ప్రకారం నిర్వాసితుల సమస్యలను ముందుగా పరిష్కరించిన తర్వాతే, ప్రభుత్వం ప్రాజెక్టులు, ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని, కాని దానికి భిన్నంగా ల్యాండ్ పూలింగ్ జీవో పేరుతో పేద ప్రజల భూముల్ని ప్రభుత్వం అడ్డగోలుగా సమీకరించిందని పేర్కొన్నారు. కనీసం ఆ జీవో ప్రకారం, ప్రభుత్వ ఒప్పందాన్ని అమలు చేసి, రైతులకు కేటాయించిన ప్లాట్లకు రిజిస్ట్రేషన్ పట్టాలు నేటికీ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఏడాది కాలంగా అధికారులు చుట్టూ తిరుగుతున్నా స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన సర్పంచ్, ఎంపీటీసీ, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ పట్టించుకోకపోవడం పేద ప్రజల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్లాట్లకు రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు, నాయకులు పైలా రమేష్, కెంబూరి కల్పన, బర్ల అప్పలనాయుడు, కరణం తవిటమ్మ, ముమ్మల అప్పలనాయుడు, ఏఐఎఫ్టియు నాయకులు అయితిరెడ్డి అప్పలనాయుడు, జిల్లా క్వారీ క్రషర్స్ కార్మిక సంఘం కార్యదర్శి గడి సూర్యారావు పాల్గొన్నారు.

అన్న సమారాధనలు

ప్రజాశక్తి-అనకాపల్లి : దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు కోట్నివీధిలో శనివారం కోరుకొండ రాఘవ, రాఘవ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని పట్టణ సిఐ దాడి మోహన్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, కొణతాల సత్యనారాయణ, కారకుండి కన్నా యాదవ్, దొంక సత్తిబాబు, మేడిశెట్టి గణేష్, ఆవుపాటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ గ్రామంలోని బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రులు మహోత్సవాలు సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన అన్న సమారాధనను పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రారంభించారు. దీనికి ముందు ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, వైసిపి నాయకులు చుక్క రాము నాయుడు, చల్ల కనకరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

దుర్గాదేవిని దర్శించుకున్న డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవీ నవరాత్రులు సందర్భంగా బోయిలకింతాడ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, వైసిపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లే అనురాధ, ఉప ముఖ్యమంత్రి తనయుడు బూడి వెంకటేష్, పూజ దంపతులు శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, స్థానిక నాయకులు అన్నం రామునాయుడు, అన్నం సాంబమూర్తి, అన్నం రాము, సనివాడ రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌ను కలిసిన రమణాజీ

ప్రజాశక్తి-చోడవరం : ఉషోదయ విద్యాసంస్థల అధినేత జెర్రిపోతుల రమణాజీ శనివారం విజయవాడలో జనసేన కార్యాలయంలో ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిశారు. రమణాజీ ఇటీవల జనసేన పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చోడవరం నియోజకవర్గ సమస్యలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల వెనుకబాటుతనంపై పవన్ కళ్యాణ్‌కు వివరించినట్లు రమణాజీ తెలిపారు. చోడవరం చక్కర కర్మాగారం రెండు నియోజకవర్గాల రైతులకు జీవనోపాధిగా ఉందని, ప్రస్తుతం ప్రభుత్వ విధానాల వల్ల ఫ్యాక్టరీ నష్టాల బారిన పడి మూతపడే సూచనలు కనిపిస్తున్నట్లు పవన్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఫ్యాక్టరీ రైతులు తరపున జనసేన పార్టీ పోరాటం చేస్తుందని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు రమణాజీ వెల్లడించారు.

పవన్ కల్యాణ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న రమణాజీ

మిడ్డేమీల్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరలక్ష్మి

మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరలక్ష్మి

ప్రజాశక్తి- అనకాపల్లి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జి.వరలక్ష్మి డిమాండ్ చేశారు. అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో శనివారం జరిగిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పథకం ప్రారంభమై 20 సంవత్సరాలైనా నేటికీ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా పరిష్కారం కాలేదని వాపోయారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికుల బతుకుల్లో మాత్రం మార్పు రాలేదన్నారు. పైగా ప్రభుత్వాలు మారినప్పుడల్లా వర్కర్స్‌ను వేధింపులకు గురి చేస్తూ అక్రమంగా తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన వైసిపి, మూడు వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుందని పేర్కొన్నారు. రకరకాల మెనో అమలుతో కార్మికులపై పనిభారం పెంచింది తప్ప వేతనాలు పెంచలేదన్నారు. వంట చేస్తున్నప్పుడు ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోయినా కనీసం నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా కార్మికులనందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, యూనియన్ నాయకులు శ్రీదేవి, షేక్ బేబీ, లోవలక్ష్మి, బంగారమ్మ, లక్ష్మి, సత్యారావు, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితులకు తగినట్లు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో తలెత్తిన తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని రైతులు ఆర్థికంగా బలోపేతం అయ్యే విధంగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులు, రైతు కూలీలు వలస పోకుండా పటిష్టమైన ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. తీవ్ర పంట నష్టం జరిగేందుకు అవకాశం ఉన్న పాయకరావుపేట, నక్కపల్లి, బుచ్చయ్యపేట మండలాల రైతులతో చర్చించి వారి జీవనోపాధి కొరకు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సూచించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల అధికారులు ఈ విషయమై సర్వే చేసి నివేదిక అందజేయాలని కోరారు. వర్షాభావ పరిస్థితిలో ఉన్న మండలాల్లో రైతులకు పశుగ్రాసం వేసుకోవడానికి విత్తనాలు సరఫరా చేయాలని, పాడి రైతులకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చిక్కాల రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు, పశుసంవర్ధక అధికారి ప్రసాదరావు, ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, మత్స్యశాఖ అధికారి లక్ష్మణమూర్తి, సలహా మండలి సభ్యులు ఎస్ రామారావు, వి అచ్చం నాయుడు, ఆర్.గంగు నాయుడు, పాల్గొన్నారు.

జర్నలిస్టులకు హెల్త్ కార్డులు

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో 2023-24 సంవత్సరాలకు అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డిపిఆర్ఓ కె.ఇంద్రావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లరేషన్ కార్డు కలిగిన పాత్రికేయులు వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ కార్డు పొందుటకు చెల్లించవలసిన ప్రీమియం రూ.1250ను జిల్లా కలెక్టర్ సిఎస్ఆర్ నిధుల నుండి చెల్లించడానికి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన పాత్రికేయులు ఈ దిగువ తెలిపిన డాక్యుమెంట్లను జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయం, ఐ అండ్ పిఆర్‌నకు అందజేయాలని ఆమె వెల్లడించారు. రెన్యువల్ కోసం హెల్త్ కార్డు దరఖాస్తు, పాత హెల్త్ కార్డు జెరాక్స్ కాపీ (దరఖాస్తుదారునది), తెల్ల/గులాబీ రేషన్ కార్డు జెరాక్స్ కాపీ, 2023-24 అక్రిడిటేషన్ కార్డు జెరాక్స్ కాపీ అందజేయాలని కోరారు. కొత్త హెల్త్ కార్డు కోసం దరఖాస్తు, తెల్ల/గులాబీ రేషన్ కార్డు జెరాక్స్ కాపీ, 2023-24 అక్రిడిటేషన్ కార్డు జెరాక్స్ కాపీ, ఆధార్ కార్డు జెరాక్స్ కాపీ (కుటుంబ సభ్యులందరివి), ఫొటోలు-2 (కుటుంబ సభ్యులందరివి), ఫ్యామిలీ ఫొటో -1 ధ్రువపత్రాలను స్కాన్ చేసి (ప్రతి ఫైల్ 50కెబి కంటే తక్కువగా) akpinformation.govt@gmail.com కి మెయిల్ చేయవలసినదిగా కోరారు. ఇతర వివరాలకు కె.ఇంద్రావతి, డిపిఆర్ఓ - 9121215333, డి.సాయిబాబా, డిపిఆర్ఓ- 9121215259, ఎ.రామకృష్ణ, ఏఈఐఈ 9963855563 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. తెల్ల రేషన్ కార్డు లేని వారు పాత పద్ధతిలో చలానా చెల్లించి ఆ వివరాలు ఈ కార్యాలయానికి అందజేయాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- సబ్బవరం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, వైసిపి ప్రభుత్వ హయాంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ అన్నారు. మండలంలోని ఇరువాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు బోకం రాము నాయుడు, కోటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు, యడ్ల నాయుడు, బోను నాయుడు, సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మీ కనకరాజు, బంగారు నాయుడు, గోవింద్, మచ్చ కోటేశ్వరరావు, ఎంపీడీఓ రమేష్ నాయుడు, తహసీల్దార్ బి. సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అంబలం పూజ

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని ఆర్వీ అగ్రహారం గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయం వద్ద దేవి విగ్రహం ఏర్పాటు చేసిన భవాని భక్తులు పీఠం వద్ద శుక్రవారం రాత్రి అంబలం పూజ నిర్వహించారు. కె.కోటపాడు, కొత్తవలస, వేపాడ, మండలాల నుంచి వందలాదిమంది భవానీలు తరలివచ్చి ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు అమ్మవారికి కానుకగా వస్తు రూపంలో అందించిన పావు తులం బంగారం, 10 తులాల వెండి, 18 కేజీల అమ్మవారి ప్రసాదాన్ని వేలం పాట వెయ్యగా కల్లేపల్లి రేగ గ్రామ పీఠం భవాని భక్తులు రూ.51వేలకు అమ్మవారి ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

విక్రయిస్తున్న వ్యాపారులు

జోరుగా గొర్రెలు, మేకల విక్రయం

ప్రజాశక్తి-నక్కపల్లి:దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నక్కపల్లి వారపు సంతలో గొర్రెలు, మేకలు విక్రయాలు జోరుగా సాగాయి. ప్రతి శుక్రవారం మండల కేంద్రంలో వారపు సంత జరుగుతుంది.దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వారపు సంతలో గొర్రెలు, మేకల వ్యాపారం జోరందుకుంది. దుర్గమ్మకు మొక్కుబడులు చెల్లించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ,మాంసం వ్యాపారం చేసే వ్యాపారులు కూడా తరలి వచ్చి గొర్రెలను, మేకలను కొనుగోలు చేసుకున్నారు. మండలంలో పలు గ్రామాల నుండి గొర్రెల, మేకల వ్యాపారులతో పాటు తాళ్లపాలెం, తదితర ప్రాంతాల్లోని వ్యాపారులు సంతకు తరలివచ్చి వీటిని విక్రయించారు.గొర్రెలు, మేకల సైజులను బట్టి 10 వేల రూపాయల నుండి 30 వేల వరకు ధరలు పలికాయి.

గ్రంథాలయాల్లో విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:స్థానిక ఐదు రోడ్ల జంక్షన్లో శాఖ గ్రంథాలయంలో దసరా సెలవుల్లో భాగంగా చదవడం మాకిష్టం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏడవ రోజు గ్రంథాలయాధికారిణి పి.దమయంతి ఆధ్వర్యంలో ఇంగ్లీష్ స్టోరీలు చదవడ, రాయడం, పుస్తక సమీక్ష, పెయింటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. త్రిమూర్తులు బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో విశ్రాంత సీనియర్ గ్రంథాలయాధికారి జి.మురళీకృష్ణ, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత విశ్రాత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు పాల్గొన్నారు.

గొలుగొండ:విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గొలుగొండ శాఖా గ్రంథాలయాధికారి ఎన్.రాజుబాబు కోరారు. శనివారం గ్రంథాలయంలో దసరా సెలవుల శిక్షణా శిబిరంలో భాగంగా విద్యార్థులకు బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి అందజేశారు. సిఆర్పి రామకృష్ణ పాల్గొన్నారు.

బహుమతులు ఇస్తున్న జెవివి ఉపాధ్యక్షులు త్రిమూర్తులు

గొలుగొండలో చదువుతున్న విద్యార్థులు

కరువు మండలంగా ప్రకటించకుంటే ఆందోళన

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లిని వారం రోజుల్లోగా కరువు మండలంగా ప్రకటించకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి, ఆందోళన చేస్తామని టిడిపి, జనసేన నేతలు హెచ్చరించారు. నక్కపల్లి లో శనివారం ఇటీవల పార్టీలో చేరిన నేతలతో కలిసి టిడిపి, జనసేన నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో మండలంలోని ఖరీఫ్ సీజన్కు సంబంధించి 5125 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా, 1219 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పడ్డాయన్నారు. వర్షాలు కురవక పోవడంతో వేసిన నాట్లు కూడా ఎండిపోయాయన్నారు. జనసేన నాయకులు, ఎంపీటీసీ సభ్యులు ఆగేటి గోవిందరావు మాట్లాడుతూ, కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు మాట్లాడుతూ, గత టిడిపి ప్రభుత్వం హయాంలో రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిలువూరి రామ సూర్యనారాయణ రాజు (పెంకుల రాజు), వెదుళ్ల పాపారావు, కొప్పిశెట్టి జగదీశ్వరరావు, కాశీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేతలు

ఆరోగ్య సురక్షతో పేదలకు వైద్యం

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న బూడి

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని గొండుపాలెంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శనివారం సందర్శించారు. రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న పని తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, సర్పంచ్ నాగ విజయలక్ష్మి, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అనకాపల్లి : జీవీఎంసీ 82వ వార్డు, 14వ సచివాలయం పరిధి ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, గైపూరి రాజు, డేని, వైద్య అధికారి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం సచివాలయం-3 పరిధిలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ సందర్శించారు. కార్యక్రమంలోఎంపీపీ బోకం సూర్యకుమారి రాము నాయుడు, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద, తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంపీడీవో బి.రమేష్ నాయుడు, వైసిపి నాయకులు కొటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని అచ్చర్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి శనివారం పరిశీలించారు. ఈ శిబిరంలో 367 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హేమంత్, వైద్యులు రవితేజ, ప్రసాద్, పావని, రమేష్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు సందర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కోన బుజ్జి, సరగడం జగ్గారావు, ఆడారి కృష్ణ, పి.వాసు, ఎస్ రాము, కాండ్రేగుల జగన్ పాల్గొన్నారు.

నక్కపల్లి:మండలంలోని చందనాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, నక్కపల్లి పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జి ఎలమంచిలి తాతబాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో సీతారామరాజు , వైసీపీ నాయకులు తళ్ళ భార్గవ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, నాయకులు సూరకాసుల గోవింద్ తదితరులు సందర్శించారు. గొడిచెర్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్యులు రోగులను పరీక్షించి మందులను అందజేశారు.

కోటవురట్ల:జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఇంటి వద్దకే వైద్యం అందుతుందని తహసిల్దారు జానకమ్మ అన్నారు. శనివారం అన్నవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షను సర్పంచ్ అయ్యపురెడ్డి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టారు. సుమారు 368 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, ఎంపీటీసీ సభ్యులు శెట్టి రమణమ్మ, ఎంఈఓ జోష్, వైసిపి నాయకులు బాబ్జి, ఎర్రం నాయుడు, వీఆర్వో ఆశారత్నం పాల్గొన్నారు.

రోలుగుంట:మండలంలోని కె.నాయుడుపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ హాజరై మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని పాతమల్లంపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి గజ్జలపు మణికుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యవంతులు కావాలనే లక్ష్యంతో సీఎం జగన్ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను శ్రీకారం చుట్టారన్నారు. గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, వైద్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆనందపురం : వెల్లంకి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆనందపురం మండల పరిషత్ అధికారి అడపా లవరాజు ఆధ్వర్యాన నిర్వహించారు. సుమారు 200 మందికి తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు పడాల అప్పలనాయుడు, డిహెచ్ఎంఒ జగదీశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, వెంకటరమణ, వెంకటరమణ, రాము, సెక్రటరీ బాబి పాల్గొన్నారు.

ఉక్కునగరం : కూర్మన్నపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్షను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దామా సుబ్బారావు, వెలుగుల పరశు రాముడు, చేగొండి శ్రీనివాసరావు, పత్తిపాటి శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్ పట్నాయక్, వర్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ మండలం పాతమల్లంపేటలో వైద్య శిబిరం

రూ.6 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -చీడికాడ:మండలం కేంద్రంలో దుర్గాదేవి సేవా సంఘం ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. అన్న సమారాధన కార్యక్రమానికి పైలా 6 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సెలర్ ముర్రు ముత్యాలనాయుడు, కోనాం జలాశయం నీటి సంఘం మాజీ చైర్మన్ గండి ముసలి నాయుడు బాజీ, ఎంపీపీ పోతల రమణమ్మ, బొడ్డు శ్రీను, దుర్గా దేవి సేవాసంఘం గౌరవ అధ్యక్షులు కామిరెడ్డి ఎరుకునాయుడు, అధ్యక్షులు బొడ్డకాయల కృష్ణ, ఉపాధ్యక్షులు నడుపూరి నాగరాజు, బొడ్డు దుర్గ, ప్రతాప్, మహేష్, ఇమంది ఈశ్వరరావు,ఎమ్ నాగభూషణం, చీడికాడ పైలా యువ సేన అధ్యక్షులు దొగ్గ బలరాం తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాచరణపై చర్చ

ప్రజాశక్తి-మాడుగుల:మాడుగుల జనసేన నాయకుడు రాయపు రెడ్డి కృష్ణ పవన్ కళ్యాణ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ని కలిసి మాడుగుల నియోజకవర్గ సమస్యలు, జనసేన కార్యాచరణ పై మాట్లాడినట్లు రాయపురెడ్డి కృష్ణ తెలిపారు.

ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్యాయం చేసేదిగా ఉందని, తక్షణం ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పైలా దేముడు బాబు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఐవి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎస్‌టియు ఆధ్వర్యంలో ఆక్రందన దీక్ష నిర్వహించారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

సుబ్బారెడ్డి మెప్పు కోసమే అయ్యన్నపై విమర్శలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: వైసిపి కో ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి మెప్పు కోసమే ఎమ్మెల్యే గణేష్ చంద్రబాబు, అయ్యన్నలపై తీవ్ర విమర్శలు చేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ఐదు నెలల్లో ఇంటికి పోయే ఎమ్మెల్యే దమ్ముల కోసం మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఐదుసార్లు మంత్రి, ఆరుసార్లు ఎమ్మెల్యే ఒకసారి ఎంపిగా చేసిన తమ నాయకుడు అయ్యన్న పాత్రుడుపై చౌకబారు ఆరోపణలు చేయడం తగదన్నారు. అయ్యన్నను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చౌకబారు మాటలు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నేతల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రారంభించిన ఆరిలోవ రోడ్డు ఆగిపోయిందని, నర్సీపట్నం రోడ్డు విస్తరణ జరుగుతుందో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు. వైసిపి సమావే శంలో అయ్యన్నపాత్రుడును విమర్శించాల్సిన అవసరం ఏమి ఉందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయుడు, పైల గోవిందు, పాల్గొన్నారు.

మాతృభాష వాలంటీర్ల వినతి

ప్రజాశక్తి-చింతపల్లి: తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని మాతృభాష వాలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాంగి శ్రీను డిమాండ్ చేశారు. మాభాష వాలంటీర్లు శుక్రవారం చింతపల్లిలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్, అదేవిధంగా వైకాపా ఉమ్మడి విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, డీఈవో, ఎంఈఓ లకు వినతి పత్రాలు సమర్పించారు. మాతృభాష విద్యా వాలంటీర్లకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృభాష విద్యా వాలంటీర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.సత్తిబాబు, మండల అధ్యక్షుడు ఎం బాబ్జి, ఉపాధ్యక్షుడు కే చిరంజీవి, కార్యదర్శి డి రాజబాబు, కోశాధికారి జి. మహేష్, సంతోష్, జి. బాస్, లింగు బాబు, లక్ష్మి, ఝాన్సీ పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న మహిళలు

ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-యస్.రాయవరం:తాగునీటి సదుపాయం కల్పించాలని మండలంలోని దార్లపూడి జవ్వాది కాలనీ వాసులు ఖాళీ బిందెలతో గ్రామ సచివాలయం వద్ద శనివారం నిరసన చేపట్టారు. జరిగిన ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ, గత సంవత్సరం పంచాయతీ అనుమతితో కొళాయికి రూ.2500 నుంచి 5000 వరకు చెల్లించి వేసుకోవడం జరిగిందన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు ఒక్క చుక్క కూడా నీరు రాలేదన్నారు. సచివాలయం అధికారులు నీళ్ల కోసం పట్టించుకోలేదన్నారు. పొలాలకు వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఇంటి పన్నుతో నీటి, గ్రంథాలయ పన్నులు యధావిధిగానే కట్టించుకుంటున్నారని తెలిపారు. సచివాలయం సిబ్బందిని అడగ్గా జవ్వాది వీధి ఎక్కడ ఉంది అని అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గడపగడపకి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే పది రోజుల్లో పైపులైను పనులు చేస్తామని హామి ఇచ్చారని, ఆ సమస్య అలాగే ఉందన్నారు. ట్యాంకర్ ద్వారా మంచినీళ్ల సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఎస్‌పి

హత్య కేసు నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో చీడిక గ్రామంలో ఈ నెల 19న వెలుగు చూసిన ఒక వ్యక్తి హత్య కేసుకు సంబంధించి నిందితుడిని శనివారం అరెస్టు చేశామని నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం సాయంత్రం హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దోసలపాడు అగ్రహారం కు చెందిన కొల్లి సూరిబాబు చేతబడి చేస్తున్నాడనే అనుమానంతో సమీప బంధువు కొల్లి రమణ కర్రతో కొట్టి హత్య చేసినట్లు తెలిపారు. గతంలో వారిద్దరి మధ్య భూ వివాదానికి సంబంధించి మనస్పర్థలు ఉన్నాయన్నారు. దీనితోపాటు రమణకు చెందిన 2మేకలు, అక్టోబర్ లో ఒక గేదె చనిపోవడంతో, సూరిబాబు చేతబడి చేయడం వల్లే ఇలా జరిగిందని రమణ అనుమానం పడ్డాడన్నారు. దీని కారణంగా 18న గొర్రెలను మేపడానికి వెళ్లిన సూరిబాబును అదే రోజు రాత్రి రమణ కర్రతో కొట్టి హత్య చేశాడన్నారు.హత్య కేసుకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారించి హత్యకు కారణమైన రమణను అరెస్టు చేశామన్నారు. చేతబడి ,చెడుపు,చిల్లంగులు వంటి మూఢనమ్మకాలను ప్రజలు నమ్మకూడదన్నారు. ఈ సమావేశంలో సిఐ అప్పన్న, ఎస్ఐ శిరీష ఉన్నారు.

వారపు సంత కిటకిట

ప్రజాశక్తి -ముంచింగిపుట్టు:దసరా పండుగను పురస్కరించుకొనేందుకు శనివారం మండలకేంద్రం లో జరిగిన వారపు సంత కిటకిటలాడింది. దసరా పండుగను పురస్కరించి 23 పంచాయతీల ప్రజలు మేకలు, గొర్రెలు, నాటు కోళ్లు వారపు సంతకు తీసుకుని వచ్చారు.ప్రతి ఏడాది దసరా పండుగను పురస్కరించుకొని మైదాన ప్రాంతాలైన చోడవరం, పెందుర్తి, ఘాట్ రోడ్డు, గాజువాక, అనకాపల్లి ,పాడేరు తదితర ప్రాంతాల నుండి గొర్రెలు, మేకల కొనుగోలుకు వస్తుంటారు. ఒక్కొక్క మేక, గొర్రె రూ.15వేల నుంచి 20వేల వరకు ధర పలికింది.

నగరపాలక సంస్థపై కర్ర పెత్తనం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'అత్త సొమ్ము అల్లుడు దానం' అన్న సామెత గుర్తుకు వచ్చేలాగ స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వ కర్రపెత్తనం కొనసాగడమే కాకుండా నగర ప్రజల ఆదాయాన్నంతటినీ కొల్లగొట్టే వ్యవహారాలు అడ్డగోలుగా సాగిపోతున్నాయి. జివిఎంసిపై గవర్నమెంట్ అడ్మినిస్ట్రేషన్ జీవోలు ఇలానే పెత్తనం చేస్తూ విశాఖ నగర ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సంపదను కాజేస్తున్నాయి. తాజాగా జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అంతా రసాభాసగా మారింది. అవినీతి, అక్రమాలు, అనధికార వ్యవహారాలపై టిడిపి, జనసేన, సిపిఎం, సిపిఐ, కొంతమంది ఇండిపెండెంట్ సభ్యులు పెద్ద ఎత్తున ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిల్‌లో అధికార పార్టీ కార్పొరేటర్లకు సైతం జివిఎంసిలో పాలకవర్గం ద్వారా జరుగుతున్న అవకతవకలు అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ నెల 19న జరిగిన కౌన్సిల్‌లో ఇదే విదితమైంది. మొత్తంగా చూస్తే జివిఎంసి కౌన్సిల్‌ను బ్లాక్‌లో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం చలాయిస్తుంది.

విశాఖలో ఏయే ప్రాజెక్టులు చేపట్టాలో ? ఏ పనులు ఎవరు నిర్వహించాలో ? బడాబాబులు ఏ కాంట్రాక్టులు, ఏ వ్యవహారాలు చూడాలో జిఒల ద్వారా ప్రత్యేక పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వమే వ్యవహారం చక్కబెడుతోంది. ఎలాగూ అధికార వైసిపికి 57 మంది సభ్యులున్నారు కాబట్టి ఈ కథ నడిచిపోతోంది. రెండేళ్లుగా ఇదే కథ పునరావృత్తమవుతోంది. జిఒల ప్రకారం అభివృద్ధి హక్కులన్నీ బదిలీ (టిడిఆర్) జరిగిపోతున్నాయి. ఆప్కోస్, సిఎఫ్ఎంఎస్ వంటి ఏజెన్సీల ద్వారా నిధులను వెనక్కి లాక్కొనేలా ప్రభుత్వ పథక రచనలూ ఎలాగూ ఉన్నాయి. పాలకపార్టీకి చెందిన నాయకుల్లో కొద్దిమందికి ఈ వ్యాపకాలతో లబ్ధిచేకూరడంతో మిగతా కొందరినీ బలవంతంగా ఒప్పించగల అధికార పార్టీ కార్పొరేట్ నేర్పరులూ కౌన్సిల్‌లో ఉన్నారు. వందల సంఖ్యలో విశాఖ నగరంలోని మురికివాడల్లో మౌలిక వసతులు సక్రమంగా లేవు. అక్కడ ప్రజానీకం రూ.కోట్లు పన్నుల రూపంలో నెలనెలా చెల్లిస్తున్నారు. కానీ ఆ సొమ్మంతా కొంతమంది అడ్డంగా కొట్టేస్తున్నారు. మరో పక్క కొత్తగా మురికివాడలను టిడిఆర్‌ల కోసం సృష్టించి కౌన్సిల్ ద్వారా ఆమోదం లభించేలా చేసుకుని పబ్బం గడుపుకుంటున్నారు.

గుండెకాయలాంటి స్థలాలపై వ్యూహాలు

నగరంలోని 14వ వార్డు (సీతమ్మధార) బిలాల్‌కాలనీకి మురికివాడ గుర్తింపు ఇవ్వడానికి ఇలాగే నివేదించడం తాజా పరిణామం. ఇదే తరహాలో నగరంలోని సిఎంఆర్ వెనుకభాగంలోగల వెంకటపతిరాజునగర్‌కు త్వరలో టిడిఆర్ సిద్ధం కాబోతుందని తెలుస్తోంది. మధురవాడలో 12 ఏళ్ల క్రితం నిర్మాణం చేసిన రోడ్డులో రెండు ఎకరాల వరకూ స్థలం పోయిందని టిడిఆర్ ఇవ్వాలని జివిఎంసికి అప్లికేషన్ వచ్చినట్లు చర్చ సాగుతోంది. రాబోయే రోజుల్లో వివాదాస్పదమైన దసపల్లా భూముల్లో నిర్మాణాలు, రోడ్ల విస్తరణ స్థలానికి సైతం ఇలాగే నివేదించనున్నారని స్పష్టమవుతోంది. ఇదంతా ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో సాగుతోన్న వ్యవహారం. రూ.వందలు, వేలకోట్ల టిడిఆర్‌ల భాగోతం నడుస్తోంది. దీంట్లో స్థానిక అధికార పార్టీ సభ్యులకు తృణమో ఫణమో అందడం రివాజు. స్థానిక అధికార ప్రజాప్రతినిధులు (ఎంపీ, ఎంఎల్‌ఎలు) వెంచర్ల వైపు రోడ్ల విస్తరణ కథ నడుస్తోంది. రూ.కోట్లతో టిడిఆర్‌ల ప్రతిపాదనలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక వైసిపి కార్పొరేటర్లు సైతం ఈ అడ్డగోలు దోపిడీపై లోలోపల రగిలిపోవడం తాజా పరిణామం. వ్యతిరేకించి బయటపడిపోవడం వల్ల లాభం లేదన్న గుసగుసలు ఎక్కువయ్యాయి. టిడిఆర్‌ల వ్యవహారం కౌన్సిల్‌కిగానీ, స్టాండింగ్ కమిటీలోగానీ చర్చకు రాకపోవడం తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాలు, జీవోలతోనే ఇవన్నీ సాగిపోతాయి. జీవో వచ్చిందన్న సమాచారం మాత్రమే కౌన్సిల్‌కు ఉంటుంది. వీటిపై కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసినా ప్రభుత్వం తిరస్కరించే అధికారం కలిగి వుండడం ఎన్నికైన కౌన్సిల్‌కు ఏ విలువా లేకుండా ఉందన్న విషయాన్ని పట్టిచూపుతోంది. దీంతో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిన ప్రభుత్వంగా జగన్ సర్కారుకు పేరున్నా నిధుల లూటీకై అధికార పెత్తనం చేసే పార్టీగా మిగిలిపోయింది.

ఎడారిలా.. పెద్దేరు ఆయకట్టు భూములు

ఎండిపోయిన పంట కాలువ

ఎండిపోయిన వరి

ప్రజాశక్తి -రావికమతం:ప్రభుత్వం నిర్వాహకంతో పెద్దేరు రిజర్వాయర్ కాలువ రైతులు ఈ ఏడాది పూర్తిగా నష్టపోయారు. పెద్దేరు రిజర్వాయర్ కాలువ పరిధిలోని ఆవురువాడ, తిరువాడ, కింతలి, పొంగలిపాక, శివరాంపురం, కవగుంట, బుడ్డిబండ, చినపాచిల, అగ్రహారం, కొమిరా, మేడివాడ తదితర గ్రామాలు ఉన్నాయి. రిజర్వాయర్ నుంచి ఒక్క చుక్క నీరు కూడా రాకపోవడంతో పంట పొలాలు బీడు భూములుగా మారాయి. ఏడాది కాలం పాటు జీవనం సాగించే వరి పంటలు పూర్తిగా కోల్పోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఒకవైపు వరుడు కరుణించక పోవడం, ఎండలు మెండుగా కాయడం, మరోవైపు రిజర్వాయర్ నీరు ఈ ఏడాది రాకపోవడంతో రైతులను పూర్తిగా నట్టేట ముచింది. గత ఏడాది సాగునీరు పుష్కలంగా రిజర్వాయర్ నుంచి నీరు వచ్చిందని, ఈ ఏడాది మాత్రం ఇరిగేషన్ అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ ఏడాది రైతాంగానికి ఆర్‌బికే కేంద్రాల ద్వారా ఇచ్చిన విత్తనాలు సైతం మొలకలు ఎత్తకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. ప్రతి ఏడాది రిజర్వాయర్ కాలువను జెసిబి సహాయంతో కాలువను శుభ్రం చేసేవారు. ఈ ఏడాది కనీసం ఆ పరిస్థితి కూడా లేకపోవడం విడ్డూరం. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పంటలకు తీవ్ర నష్టం

ఈ ఏడాది పెద్దేరు రిజర్వాయర్ కాలువ నీరు పూర్తిగా రాకపోవడంతో రైతులు వేసిన పంటలు సైతం మాడి మాసయ్యాయి. గత ఏడాది వరకు వర్షంతో పని లేకుండా రిజర్వాయర్ కాలవతో పంటలు పండించుకునే పరిస్థితి ఉండేది.ఈ ఏడాది అధికారులు, పాలకులు రిజర్వాయర్ కాలువను పరిశుభ్రం చేయకపోవడం, అధికారుల పర్యవేక్షణ లేక రైతులకు ఒక్క చుక్క నీరు కూడా అందలేదు.

పక్కుర్తి పెంటబాబు
రైతు కవగుంట

పెట్టుబడి కష్టమే

ఈ ఏడాది సరైన సమయంలో ప్రభుత్వం విత్తనాలు సరఫరా చేయకపోవడం, నాట్లు వేసే సమయానికి వర్షాలు పూర్తిగా కురవక పోవడతో పెట్టిన పెట్టుబడి పూర్తిగా కోల్పోయాం. చాలా మంది రైతులు అప్పుల ఊబిలో మునిగే పరిస్థితి రైతుకు నెలకొంది. ఏడాది కాలం బతుకు పోవడంతో పాటు పెట్టిన పెట్టుబడి కూడా పోవడం చాలా బాధాకరం.

వీపు అప్పారావు
రైతు

మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే గణేష్ - మెప్మా స్టాల్స్ సందర్శన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:మెప్మా ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. ఒక్కొక్కరు తమ తమ వ్యాపారాల ద్వారా నెలకు 20 వేల వరకు ఆదాయాన్ని సంపాదిస్తున్నామని తెలిపడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద శనివారం స్టాల్స్ ఏర్పాటు చేశారు. మెప్మా అర్బన్ మార్కెట్ స్టాళ్లను ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రారంభించారు. మున్సిపాలిటీకి సంబంధించిన 41 స్వయం సహాయక సంఘాలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి.

స్టాల్ ను సందర్శించిన ఎమ్మెల్యే మెప్మా రుణం ద్వారా మహిళలు పొందుతున్న ఆదాయ మార్గాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలను ప్రోత్సహించాలన్నారు. మెప్మా పిడి సరోజినీ మాట్లాడుతూ, మెప్మా ద్వారా డ్వాక్రా మహిళలకు రూ.50 వేల నుండి లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని, వీటి ద్వారా మహిళలు వివిధ రకాల వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. స్వశక్తితో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడం కోసమే మెప్మా కృషి చేస్తుందన్నారు. త్వరలో జగనన్న మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకష్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, పట్టణ వైసిపి అధ్యక్షుడు యాకాశివ, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, సిరసపల్లి నాని, కోఆప్షన్ సభ్యురాలు రోజా, ఏఎంసి వైస్ చైర్మన్ మళ్ళ గణేష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.